క్లుప్తంగా

ప్రజలందరికీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు


ఎమ్మెల్యే కళావతి

వీరఘట్టం: ఎన్నికల ప్రచారంలో తనతో పాటు అహర్నిశలు కష్టపడుతూ.. పార్టీ గెలుపుకోసం కృషిచేసిన నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులకు ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ పాలకొండ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వాసరాయి కళావతి కృతజ్ఞతలు తెలియజేశారు. స్వగ్రామం వండవలో మంగళవారం తనను కలిసిన నియోజకవర్గ కార్యకర్తలతో ఆమె మాట్లాడారు. నియోజకవర్గంలో ఎన్నికల సరళిపై ఆరా తీశారు. కొన్ని ప్రాంతాల్లో తాను పర్యటించానని, మిగిలిన ప్రాంతాలకు వెళ్లలేకపోయానని, మరి మీ ప్రాంతాల్లో ఎన్నికలు ఎలా జరిగాయని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి సంక్షేమ పాలనే తన విజయానికి దోహదపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో తనను ధైర్యంగా ముందుకు నడిపించిన ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌కు, వారి కుటుంబ సభ్యులకు, అలాగే గత కొంత కాలంగా తనతో ఉన్న తన తోబుట్టువులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

దోమల నివారణకు చర్యలు

సీతంపేట: ఎపిడమిక్ సీజన్‌లో వ్యాధులు ప్రబలకుండా మలేరియా నివారణ విభాగం అధికారులు ముందస్తు చర్యలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. నేటి నుంచి వచ్చే నెల 5 వరకు సీతంపేట ఏజెన్సీలో గుర్తించిన 35 హైరిస్క్ గ్రామాల్లో దోమల నివారణ మందును స్ప్రే చేయనున్నారు. ఐఆర్ఎస్ 5 శాతం, ఆల్ఫా సైపర్‌మెత్రిన్ మందును గ్రామాల్లో స్ప్రేయింగ్ చేయనున్నట్టు మలేరియా నివారణా విభాగం సబ్ యూనిట్ అధికారి జె.మోహనరావు తెలిపారు.

అన్నదాన సత్రానికి రూ.1 లక్ష విరాళం

వీరఘట్టం: మండలంలోని చిట్టపులివలస జంక్షన్‌లో ఉన్న సత్యసాయి అన్నదాన సత్రానికి గరుగుబిల్లి మండలం పిప్పలభద్ర గ్రామానికి చెందిన అంబటి తిరుమలరావు, అంజనాప్రియ సౌజన్య దంపతులు మంగళవారం రూ.1 లక్ష విరాళం ఇచ్చారు. తన తండ్రి అంబటి జగన్నాథంనాయుడు 14వ వర్ధంతి సందర్భంగా తన తల్లి జయమ్మ కోరిక మేరకు ఈ విరాళం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. నిత్యం ఎంతో మంది పేదల కడుపు నింపే ఈ అన్నదాన సత్రానికి విరాళం అందివ్వడం ఆనందంగా ఉందన్నారు.

సంయమనం పాటించాలి: ఎస్సై



వీరఘట్టం: ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రజలందరికీ ఎస్సై షేక్ ఫకృద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక విలేకరులతో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ఫలితాలు వచ్చేందుకు మరో 20 రోజుల సమయం ఉన్నందున గ్రామాల్లో రాజకీయ పార్టీ నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడొద్దని కోరారు. అలాగే ఎన్నికల ఫలితాలపై బెట్టింగ్‌లకు పాల్పడొద్దన్నారు. చిన్న చిన్న విషయాలకు తగాదాలు వద్దని, ప్రతి ఒక్కరూ సోదర భావంతో కలసిమెలసి ఉండాలని కోరారు.

అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు


గ్రావెల్ తవ్వకాలతో గోపాలపురం చెరువులో ఏర్పడిన గుంతలు

రాజాం: మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న సాగునీటి చెరువుల్లో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయి. రాత్రికి రాత్రే చెరువుల వద్దకు వాహనాలతో వెళ్లి, గ్రావెల్ తవ్వి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. దీంతో చెరువుల ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విచ్చలవిడిగా జరుగుతున్న గ్రావెల్ తవ్వకాలతో పాటు గ్రావెల్ లోడు ట్రాక్టర్లు వెళ్లేందుకు వీలుగా గట్లు ప్రొక్లెయిన్‌లతో తొలగిస్తున్నారని, వర్షాకాలంలో కురిసే వర్షాలకు బలహీనమయ్యే గట్లు చాలా సులువుగా కొట్టుకుపోయే ప్రమాదం ఉందని వాపోతున్నారు. గోపాలపురం, పొగిరి ప్రాంతాల చెరువుల నుంచి గ్రావెల్ అక్రమ రవాణా జోరుగా జరుగుతోందని రైతులు చెబుతున్నారు. రాజాం పట్టణంలో భవన నిర్మాణాలకు వీటిని తరలిస్తున్నారని, రెవెన్యూ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

విత్తన గుళికల తయారీపై అవగాహన

రేగిడి: మండలంలోని సోమరాజుపేట గ్రామంలో విత్తన గుళికల తయారీపై ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మంగళవారం అవగాహన కల్పించారు. కందులు, మినుములు, పెసలు, జొన్నలు, సజ్జలు, అలసందలు, మొక్కజొన్న వంటి రకరకాల విత్తనాలను విత్తన గుళికలుగా తయారు చేసుకుని, పొలంలో వేసుకుంటే పంట బాగా పండుతుందన్నారు. అలాగే పంటకు చీడపీడలు కూడా అంతగా సోకవన్నారు. ప్రతీ రైతు ప్రకృతి వ్యవసాయం వైపు ఆసక్తి కనబరచాలని, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా చేసే సాగుతో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు ఇచ్చే పంట చేతికి వస్తుందన్నారు.

వీరఘట్టంలో 75.6 శాతం పోలింగ్

- మండలంలో మొత్తం ఓటర్లు 51,338 మంది
- ఓటు హక్కు వినియోగించుకున్నవారు 38,852 మంది
- సంక్షేమ పథకాలే ఓటింగ్ పెరిగేందుకు కారణమంటున్న విశ్లేషకులు


వీరఘట్టం మండలం తెట్టంగి పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు (ఫైల్)

వీరఘట్టం

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరఘట్టం ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు బిటివాడ, తెట్టంగి గ్రామాల్లో రాత్రి 8 గంటల వరకు పోలింగ్ జరిగింది. మండలంలో మొత్తం 51,338 మంది ఓటర్లు ఉండగా వారిలో 38,852 మంది ఓటు వేశారు. 75.6 శాతం పోలింగ్ నమోదైంది. గిరిజన ప్రాంతాలైన కుంబి-ఇచ్ఛాపురంలో గరిష్ఠంగా 95.7 శాతం ఓటింగ్ జరగగా.. కనిష్ఠంగా వీరఘట్టం పట్టణంలో 68.8 శాతం పోలింగ్ నమోదైంది. 2019 ఎన్నికల్లో 72 శాతం మంది ఓటు హక్కు వినియోగించుకోగా.. ఈదఫా 3.6 శాతం మంది అధికంగా ఓటు హక్కును వినియోగించుకోవడం విశేషం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, సామాన్య, మధ్య తరగతి కుటుంబాలను ఓటింగ్‌కు తరలివెళ్లేలా చేశాయని ఓటర్లు అంటున్నారు. వీరఘట్టం మండలంలో గ్రామ పంచాయతీల వారీగా పోలైన ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి.

గ్రామ పంచాయతీ పేరు	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం				
				కంబర	1,664	1,380	82.9
				విక్రమపురం	1,050	854	81.3
వీరఘట్టం	11,383	7,840	68.8	కిమ్మి	839	702	83.6
దశుమంతపురం	1,281	943	73.6	చిట్టపులివలస	913	715	78.3
చిదిమి	1,402	1,045	74.5	కొట్టుగుమ్మడ	1,097	904	82.4
సంత-నర్సిపురం	1,339	929	69.3	నీలానగరం	1,280	899	70.2
రేగులపాడు	1,545	1,088	76.8	గడగమ్మ	736	608	82.6
అడారు	1,069	914	78.1	పి.వి.ఆర్.పురం	1,024	755	73.7
వండువ	1,748	1,377	78.7	యు.వెంకమ్మపేట	802	618	77
బిటివాడ	1,355	1,151	84.9	తూడి	1,213	889	73.2
తెట్టంగి	2,040	1,560	76.4	చలివేంద్రి	2,518	1,942	77.1
తలవరం	2,460	1,857	75.4	కుమ్మరిగుంట	780	568	72.8
పనసనందివాడ	858	711	82.8	ఎం.వి.పురం	859	748	87
కత్తులకవిటి	1,064	780	73.3	నడిమికెల్ల	2,257	1,796	79.5
ఎం.రాజపురం	780	607	77.8	చినగోర,మూలలంక	858	785	91.4
కుంబిడి-ఇచ్ఛాపురం	605	579	95.7	హుస్సేనుపురం, గడబవలస	1,650	1,253	75.9
నడుకూరు	2,069	1,472	71.1				
కంబరవలస	700	513	73.2	మొత్తం	51,338	38.852	75.6

ఓటెత్తారు!

గరుగుబిల్లి: సార్వత్రిక ఎన్నికలు-2024 ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని 25 పంచాయతీల్లో ఉన్న 49 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో మొత్తం 38,727 ఓట్లకు గాను 29,140 ఓట్లు పోలైనట్లు తహసీల్దార్ కె.జయ తెలిపారు. ఓటింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను భద్రపరిచేందుకు డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన కళాశాలకు తరలించారు. ఎటువంటి అక్రమాలకు తావులేకుండా వాటిని అధికారులు, నాయకులు, భద్రతా బలగాల నడుమ పర్యవేక్షణలో ఉంచారు. పోలైన ఓట్ల వివరాలిలా ఉన్నాయి.

పోలింగ్ బూత్ నంబర్	పోలైన ఓట్లు	మొత్తం ఓట్లు			
			244	879	1192
			245	719	1018
220	700	878	246	480	746
221	669	807	247	572	903
222	619	839	248	734	1044
223	400	444	249	560	815
224	802	1055	250	498	727
225	339	436	251	539	672
226	354	500	252	459	605
227	851	1196	253	811	1052
228	656	863	254	439	536
229	533	692	255	629	818
230	858	1108	256	658	893
231	541	655	257	512	760
232	548	655	258	263	328
233	622	759	259	612	826
234	593	744	260	567	733
235	588	748	261	544	801
236	638	860	262	667	906
237	457	627	263	636	812
238	592	801	264	569	721
239	455	621	265	603	873
240	715	886	266	734	1041
241	604	739	267	785	1025
242	425	559	268	631	882
243	481	585			

హ్యాట్రిక్ విజయం ఖాయం


భామిని: విజయ సూచిక చూపిస్తూ మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

భామిని: పాలకొండ నియోజకవర్గంలో ముచ్చటిగా మూడోసారి శాసన సభ్యులుగా విశ్వాసరాయి కళావతి ఘన విజయం సాధిస్తారని భామిని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం ధీమా వ్యక్తం చేశారు. పార్టీ అధ్యక్షుడు తోట సింహాచలం, ఎంపీటీసీ టింగ అన్నాజీరావు, వైస్ ఎంపీపీ బోనగడ్డి ధర్మారావు ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలు పర్యటించి ఎన్నికల సరళిని పరిశీలించినట్లు చెప్పారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారంతా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ప్రభుత్వానికి మద్దతుగా ఓటు వేశారని, మహిళలు, వృద్ధులు పెద్ద ఎత్తున పోలింగ్‌లో పాల్గొనడమే ఇందుకు నిదర్శనమన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఫ్యాన్ గాలి వీచిందన్నారు. సంపూర్ణ ప్రజా మద్దతుతో కళావతి విజయం ఖాయమన్నారు. పార్టీ నాయకులు శివ్వాల తిరుపతి, బొడ్డేపల్లి ప్రసాద్, తోట లాల్, ఊణ్న సాయి, పలువురు కార్యకర్తలున్నారు.

వైఎస్సార్‌సీపీకే ప్రజల మద్దతు

పాలకొండ రూరల్: రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ ఫలాలు పొందిన ప్రతి ఒక్కరూ తమ ఓటుతో వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించారని పలువురు సర్పంచ్‌లు పేర్కొన్నారు. బ్రిజ్జి గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతం కంటే మహిళలు అవ్వాతాతలు పెద్ద సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొనడం మంచి పరిణామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జరిగిన ఓటింగ్ సరళి, మహిళా ఓటర్లలో వచ్చిన చైతన్యం వైఎస్సార్‌సీపీకి అనుకూలంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల మద్దతుతో విశ్వాసరాయి కళావతి మూడోసారి ఎమ్మెల్యే అవడం ఖాయమని, రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తుందని, జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ గెలుపునకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్‌లు శివ్వాల శ్రీనివాసరావు, వి.జనార్దనరావు, పాణి సాయిరాం, వి.కొండలరావు తదితరులున్నారు.


పాలకొండ రూరల్: మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ సర్పంచ్‌లు

సత్యసాయి మందిరానికి రథం వితరణ



శాంతిరథాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ విక్రాంత్

పాలకొండ: పట్టణంలోని సత్యసాయి మందిరానికి పాలకొండ 15వ వార్డు కౌన్సిలర్ తుమ్మగుంట శంకరరావు శాంతిరథం వితరణ చేశారు. రూ.4 లక్షలతో కొనుగోలు చేసిన ఈ రథంను ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ విక్రాంత్ మాట్లాడుతూ.. సత్యసాయి సేవా సమితి ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ప్రస్తుతం అందించిన ఈ శాంతి రథం పేదల అంతిమ యాత్రకు ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ వితరణ

రాజాం: మండలంలోని పెనుబాక గ్రామ సచివాలయానికి అదే గ్రామానికి చెందిన జెడ్పీటీసీ బండి నర్సింహులు కుటుంబ సభ్యులు మంగళవారం వాటర్ ప్లాంట్ వితరణ చేశారు. ఉద్యోగులు, అక్కడికి వచ్చే ప్రజలకు తాగునీటి సౌకర్యార్థం తల్లి బండి సత్యవతి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులంతా కలిసి రూ.2 లక్షలతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని జెడ్పీటీసీ తెలిపారు.

రూ.6 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం

రాజాం: మండలంలోని పెనుబాక గ్రామంలో రూ.6 లక్షల వ్యయంతో సీసీ డ్రైనేజీ నిర్మించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో ఈ నిర్మాణం చేపట్టినట్లు సర్పంచ్ బండి బోడమ్మ తెలిపారు. గ్రామ ప్రధాన వీధి నుంచి గ్రామ శివారు వరకు ఈ సీసీ కాలువ నిర్మించడం జరిగిందని, దీర్ఘకాలిక సమస్య ప్రస్తుతం పరిష్కారం కావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు.

సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు

రేగిడి: మండలంలోని ఆమదాలవలస, రేగిడి, గోపెంపేట, అంబకండి, సంకిలి గ్రామాల్లోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయాల్లో మంగళవారం పూజలు నిర్వహించారు. ఆమదాలవలస ఆలయ పూజారి కిన్నెరకాంతం అన్నారావు ఆధ్వర్యంలో పూజలు చేశారు.

సన్మానం

రాజాం సిటీ: రారవే(రాజాం రచయితల వేదిక) నిర్వాహకులు, ప్రముఖ రచయిత గార రంగనాథంను రాజాం రెడ్‌క్రాస్ సంస్థ, మానవతా సేవా సంస్థ సభ్యులు కలిసి మంగళవారం సన్మానించారు. రంగనాథం రచించిన రాయ రత్నం మంజూష గ్రంథానికి గాను హైదరాబాద్‌లో ఈ నెల 12వ తేదీన జరిగిన ఓ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా చెన్నమనేని రంగనాయకమ్మ విశిష్ట అద్వైత సాహిత్య పురస్కారాన్ని ఆయన అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక పట్టణంలోని ఆయన నివాసానికి చేరుకున్న ఇరు సంస్థల సభ్యులు దుశ్శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యులు కొత్తా సాయిప్రశాంత్‌కుమార్, పెంకి చైతన్యకుమార్, తదితరులు పాల్గొన్నారు.

రబీ వరి కూడికలలో రైతులు


లక్ష్మీపురంలో తరలించడానికి సిద్ధంగా ధాన్యం బస్తాలు

సీతానగరం: మండలంలో నీటివనరులున్న గ్రామాల్లో సాగుచేసిన రబీపంట కోతకు సిద్ధంగా ఉన్నందున రైతులు పంటను ఇళ్లకు చేర్చే పనుల్లో నిమగ్నమయ్యారు. వాతావరణం పంటకోతకు ప్రతికూలంగా ఉన్నందున యంత్రాలతో వరిచేలు కోసి ధాన్యాన్ని పొలంలోనే బస్తాలకు లోడ్‌చేసి కళ్లాల్లో విక్రయించడం, ఇళ్లకు చేర్చే పనుల్లో నిమగ్నమయ్యారు. ఈ విషయమై ఏఓ ఎస్.అవినాష్ వద్ద ప్రస్తావించగా నీటివనరులున్న బుడ్డిపేట, గెడ్డలుప్పి, కొత్తవలస, లక్ష్మీపురం, వెంకటాపురం, బూర్జ, తామర ఖండి, బళ్లకృష్ణాపురం, చినభోగిలి గ్రామాల్లో 350 ఎకరాల్లో రబీవరి సాగు చేశారని తెలియజేశారు. రబీవరి సాగుకు వాతావరణం అనుకూలించడం వల్ల ఎకరా విస్తీర్ణంలో 26 నుంచి 28 బస్తాల దిగుబడి వచ్చినట్లు రైతులు తెలియజేస్తున్నారన్నారు. ఇప్పటికే మొక్కజొన్న పంట కూడిక చేసే పనులు పూర్తయినట్లు తెలిపారు.

భానుడి ప్రతాపం


రామభద్రపురంలో గొడుగు నీడలో నడిచి వస్తున్న మహిళలు

రామభద్రపురం: భానుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. ఉదయం 9 గంటలకే తీవ్రమైన ఎండ కాయడంతో పాటు ఉదయం 11.30 గంటల నుంచే వేడిగాలులు వీస్తున్నాయి. దీంతో అవసరాల నిమిత్తం బయటకు వచ్చేందుకు కూడా ప్రజలు బెంబేలెత్తున్నారు. రోజురోజుకూ ఎండలు పెరిగిపోవడంతో వ్యవసాయ పనులకు వెళ్లిన రైతులు కూడా ఉదయం 10 గంటలకే ఇళ్లకు చేరుకుంటున్నారు. ప్రయాణికులు సైతం తమ ప్రయాణాలను ఉదయమే ఉండేలా చూసుకుంటున్నారు. వేసవి ఎండల నేపథ్యంలో ఎప్పుడూ ప్రయాణీకులతో రద్దీగా ఉండే రామభద్రపురం జాతీయ రహదారి మంగళవారం నిర్మానుష్యంగా దర్శనమిచ్చింది. ఎండల వేడి తట్టుకోలేక మధ్యాహ్నం 12 గంటలకే వ్యాపారులు తమ దుకాణాలు మూసివేశారు. ఇదే పరిస్థితి ఇంకెన్నాళ్లు కొనసాగుతుందోనని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

ములగలో 90 మందికి వైద్యసేవలు


ములగ గ్రామంలో వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ ఐశ్వర్య

పార్వతీపురంటౌన్: మండలంలోని ములగ గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ విధానంలో 90 మంది రోగులకు మంగళవారం వైద్య సేవలు అందించామని వైద్యాధికారి ఐశ్వర్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫ్యామిలీ ఫిజీషియన్ విధానంలో ప్రతి పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యాధికారులు నియమితులయ్యారని, ఒకరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరొకరు ప్రజల వద్దకు వెళ్లి వైద్యసేవలు అందిస్తారన్నారు. గ్రామాల్లో మంచాన పడి ఉన్న వృద్ధులు, గర్భిణులు, బాలింతల ఇళ్ల వద్దే వైద్యసేవలు అందించినట్లు తెలిపారు. గ్రామాల్లో దాదాపు 13 రకాల వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. 67 రకాల మందులు, 14 రకాల డయాగ్నోస్టిక్ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఎనిమిది రకాల రక్త పరీక్షలు నిర్వహించి రోగులకు నెలకు సరిపడా మందులను ఉచితంగా అందిస్తున్నామని, ప్రతి గ్రామంలో నెలకు రెండు సార్లు వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభిస్తోందన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, 104 వాహన సిబ్బంది, ఆశ కార్యకర్తలు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

జోరుగా 'ఉపాధి' పనులు


తెర్లాంలో ఉపాధి పనులు చేస్తున్న వేతనదారులు

తెర్లాం

మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పనులు చాలా జోరుగా జరుగుతున్నాయి. వేసవి ఎండలు ఎక్కువగా ఉండడంతో వేతనదారులు ఉదయం 6 గంటల నుంచే పని ప్రదేశానికి వెళ్లి, పనులు చేస్తున్నారు. వడదెబ్బకు గురికాకుండా వేతనదారులంతా ఇంటి నుంచే నీరు, మజ్జిగ వెంట తీసుకురావాలని క్షేత్ర సహాయకులు సూచిస్తున్నారు. అలాగే పనులు జరిగే చోట నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేయడం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం, ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచుకోవడం వంటివి చేస్తున్నారు. మంగళవారం పలు గ్రామాల్లో జరుగుతున్న పనులను ఉపాధి హామీ పథకం సాంకేతిక సహాయకులు పరిశీలించారు. తెర్లాంలో పనులను టీఏ జి.త్రినాధనాయుడు పరిశీలించి, వేతనదారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. నిర్ణీత కొలతల ప్రకారం పనులు చేస్తే గిట్టుబాటు అయ్యే వేతనం లభిస్తుందని తెలిపారు. మేట్లు సకాలంలో వేతనదారుల మస్తర్లు పంపించాలన్నారు. జాబ్ కార్డు ఉన్న వారినే పనులకు అనుమతించాలన్నారు. తప్పుడు మస్తర్లు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

బొబ్బిలి: సుప్రీంకోర్టులో జూలై 29 నుంచి ఆగస్టు 3వ తేదీ వరకు ప్రత్యేక లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి అరుణశ్రీ ఓ ప్రకటనలో మంగళవారం కోరారు. అన్నిరకాల కేసులు పరిష్కరించడం జరుగుతుందని, లోక్‌అదాలత్ అందులో లభ్యమయ్యే న్యాయసేవలపై న్యాయవాదులు కూడా అవగాహన కల్పించాలని తెలిపారు.